# మనసు మనిషి




**అ**త్త:-

అంత పొద్దునప్పుడు నిద్రలేచి వాకిళ్లు ఊడ్చి ముగ్గులువేసి, అంట్లుతోముకుని, నాలుగు చెంబులు నీళ్లు నెత్తిన గుమ్మరించుకుని, ముడికట్టుకుని ఇంటెడు.

చాకిరి చేసుకునే సరికి తెలతెలవారుతుండేది. అయ్యో రామ! ప్రాణాలు కొరుక్కు తింటున్న చలిలోనూ అంతపని చేసేదాన్ని. మాకేమీ బద్ధకం, నీరసం ఉండేదికాదు. పొద్దు నెత్తికెక్కింది. ఎనిమిది గంటలుకొట్టారు రామాలయంలో.

ఇంకా నిద్రలేవలేదు కాబోలు కోడలుపిల్ల, అదేమనే వీలులేదు.

# కోడలి : కదాదని



తిరిగ్గా పదిగంట

లేచి హడావిడిగా ఫలహారంచేసి కా

మొహాన కొడుతుంది. అదీ అరిగి

గుక్కెడు కాఫీ ఇస్తుంది. 'మడీ, మశా

లేదు. అంతా ఏకమే. ఏ ఒంటి గంట

పెడుతుంది.

ఆ నారాయణమూర్తికి నామీద

గడం లేదు. ఈ శుద్ధి, ఆచారంలేని

ఈ పాపిష్టి కళ్లు చూడలేకపోతున్నా

కృష్ణా! చంద్రుడు పూర్తిగా మారి

పెళ్లాం వచ్చాక. పెళ్లికాక మును

నిష్టగా ఉండేవాడు. వాడిలో దైవ, ప

ఎంతగా ఉండేవో! ఇవ్వన్నీ ఏమ

నేనంటే ఎంత ప్రేమాభిమానాలతో

డు. ఎంత భయమో నా మాటంటే.

వాడు పెళ్లాం వచ్చాక బిడ్డలా! ఏడా

ఉన్నప్పుడు ఆ మహానుభావుడు ఆ

మూర్తిలో లీనమైపోయాడు హాయిగా.

నుంచి వీడిని ఎన్ని కష్టాలుపడి పెం

చదువులు చెప్పించానో, అన్నీ ఆ ప

డికే తెలియాలి. ఎన్నో ఆశలు, భ్రమ

మీదనే పెట్టుకుని కంటికి రెప్పలా

ఈనాడు తల్లంటే ఏ మాత్రం ప్రే

నులు లేవాయే.

చంద్రుడు నోరారా మనసిప్పి

రెండు సంవత్సరాలు అవుతుంది.

కోడలి మహాతల్లికి నేనంటేనే గిట్టదా

ముండ బతికి ఇంట్లోనే ఉందన్న

కుండా అడ్డమైన వారిని ఇంటికి

స్తుంది. ఏకఏకలు, పకపకలు. అదేవ

నోరులేదాయె. ఆ నారాయణమూర్తి నోరు

చేశాడాయే! అమ్మో! ఆడదిగా పుట్టిన

కాస్తంత అణకువుగా ఉండాలని ఆ

దండ్రులు చెప్పలేదు కాబోలు. విన

యతలు, సభ్యతా సంస్కారాలు

ఉండాల్సిందిపోయి, అల్లరి, చిల్లరి మూకలా అయ్యో! బయట ప్రపంచంలో ఎలా ఉన్నారో, కాని నా కోడలుపిల్ల మాత్రం ప్చ్! ఎందుకొచ్చిన బాధ నాకు? నేను ఎలాంటి సాంప్రదాయమైన వంశంలో పుట్టానో! ప్చ్! మా ఇంటి పేరు చెపితే హడలిపోయేవారు. అలాంటి నిప్పులాంటి సాంప్రదాయంలో పుట్టి పెరిగిన దాన్ని ఆకరికి ఎలాంటి నికృష్టపు బ్రతుకు బ్రతుకుతున్నాను?

రామాలయంలో ఒంటి గంట కొట్టారే! కోడలు ఇంకా భోజనం తేలేదేమి? నారాయణమూర్తి! మంచంలోంచి లేవలేని నికృష్టపు బ్రతుకును ఎందుకు ప్రసాదించావయ్యా? నేనేమి తెలిసి, తెలిసి ఎలాంటి పాపాలు చేయలేదే! నియమ నిష్టలతో నిష్కల్మష హృదయంతో నీ పూజలు చేశాను కదయ్యా! కడుపులో ఆకలి కరకరలాడుతుందే! కళ్లు తిరుగుతున్నయిన్నాయి. ఈ పక్షవాతం రాకుంటే మడికట్టుకుని ఎంత ఆచారంగా వంటలు చేసేదాన్ని. ఎన్ని రుచులు చంద్రుడుకు వండిపెట్టేదాన్ని. కాలు, చేయి, నోరు పడిపోయింది. ఏవేవో తినాలనిపిస్తుంది. అడిగి తెప్పించుకుందామంటే ఆ నారాయణ మూర్తి నోరులేకుండా చేశాడాయే! నారాయణ మూర్తీ! ఎంతటి హేయమైన జీవితాన్ని గడపమని వ్రాశావయ్యా! నేనేం పాపం చేశానని నాకింతటి ఘోరమైన శిక్ష విధించావు. బయట కోడలు వసుంధర మాటలు వినిపిస్తున్నాయి. ఈ రోజు ఏ వారమో! ఎన్ని రోజులైంది చంద్రుడు కనపడి, ఓసారి వచ్చి అమ్మ అంటూ పలకరించడేమిటి? చీటికీ మాటికీ ఈ కన్నీరు ఒకటి. ఈ ముదనష్టపు జీవితానికి తోడునీడగా ఈ కన్నీరు ఉన్నాయి. పని మనిషి స్నానం చేయించేటప్పుడు ఎలా విసుక్కుందో కదా!

"పక్షవాతం వచ్చిన వాళ్లు ఎంత బరువోనమ్మ. నీళ్లు పోసి, బట్టలుమార్చినందుకు నెలకు వంద రూపాయలు ఇవ్వడానికి తెగ బాధపడిపోతుంది ఆ వసుంధరమ్మగారు. వానన

వస్తుంది, సబ్బు పెట్టితేమి, ఆ పుండ్లమీద మందురాసి, మందంగా పౌడరు అద్దు అంటారు. మేము వీరిచ్చే డబ్బును ఊరకే తీసుకున్నట్లుగా తెగబాధపడిపోతూ మాట్లాడుతారు. వెధవ చాకిరి చేయాలంటే ప్రాణాలు పోతాయి" అంటూ గబగబా నాలుగు చెంబులు నీళ్లు గుమ్మరించి చీర చుట్టిపెట్టిపోయింది.

ప్చ్! ఇంకా భోజనం రాలేదేమిటి? కడుపులో ఏదోలా ఉందేమిటి? కళ్లు తేలిపోతున్నట్లుగా ఉన్నాయేమిటి? హే భగవాన్! నన్ను ఈ కూపంలోంచి తొందరగా నీ సన్నిధికి తీసుకువెళ్లునాయనా! అంటూ గట్టిగా కళ్లు మూసుకుంది శ్యామలాంబ.

## కోడలు:-

ప్చ్! ప్రాణం బాగోకపోయినా తెల్లారేటప్పటికి లేవక తప్పదు. అప్పుడే తొమ్మిది గంటలైంది. ఈయనగారు అప్పుడే ఆఫీసుకు వెళ్లిపోయినట్లున్నారే. కాఫీ నాకు కూడా ఫ్లాస్క్‌లో పోశారో! లేదో! అయ్యో రామా! పెళ్లాం ఛస్తే తనకేమిటి? నా ప్రాణానికి ఈ ముదనష్టపు పీనుగ వంపకమైపోయింది. 'ఫలహారం' అంటూ కళ్లతోనే ఆవురావురుమంటూ ఎదురుచూస్తుంది ఛ..!! పెద్ద ఉద్యోగస్తుడు - వెనుకా ముందు ఎవ్వరూ లేరంటూ, స్థిరాస్థులు లేకపోయినా గారు. ఏం లాభం?

ఓ ముద్దా! ముచ్చటా! పెళ్లయి మూడు సంవత్సరాలు తిరగకుండానే ముసలిది పక్షవాతంతో మూలపడింది. చాకిరి చేయలేనంటే ఆయామనిషిని పెట్టారు. ఆ ముసలిదానికి చేసిన సేవలతో నాకు చేయటం నాకిష్టం లేక పనిమనిషిని మాన్పించాను. ఆ గదిలోకి వెళ్లాలంటే పాడు వాసన వస్తుంది బాబు! భరించలేకపోతున్నాను. ఎప్పుడు చస్తుందో ప్రాణం హాయిగా ఉంటుంది. ఆ ముసలిది చావదు, బ్రతికనివ్వదు, నన్ని బ్రతకనీయదు. నా ప్రాణాలకు యమయాతలా ఉంది.

## కొడుకు

ప్చ్! అమ్మ పరిస్థితి నానాటికీ క్షీణించిపోతుంది. అత్తగారికి కాస్తంత చాకిరి చేయటానికి ఎంత విసుక్కుంటుందో కదా! అమ్మకును ఎలాంటి సపర్యలు చేయలేని దురదృష్టవంతుణ్ణి. జన్మనిచ్చినందుకు అవసాన దశలో సేవలుచేసి రుణం తీర్చుకుందామంటే ఉద్యోగం ఒక్క కారణం, మరొక కారణం పురుషత్వం. అమ్మ బ్రతుకు ఎంత హీనంగా మారిపోయిందో కదా! ఎన్ని నిద్రలేని రాత్రులు అమ్మ స్థితి తలుచుకుని ఏడుస్తూ కూర్చున్నాను కదా! నాకోసం, నా వృద్ధికోసం ఎన్నెన్ని కష్టాలు పడిందో, గతాన్ని తలుచుకుంటే గుండె తరుక్కుపోతుంది. హాయిగా కూర్చుని 'కృష్ణా రామా!' అంటూ కాలం గడపాల్సిన అమ్మ ఈ రోజు నేటి మాటను కోల్పోయి అన్నీ మంచంలోనే అనుభవిస్తూ నీరసంగా, నిస్తేజంగా, జాలిగా చూసే అమ్మను చూడాలంటే ప్రాణం విలవిల్లాడిపోతుంది.

గొప్పింటి బిడ్డను కావాలని కోడలుగా చేసుకున్న అమ్మకు ఈ దశలో ఏమాత్రం చూడటంలేదు వసుంధర ఏదన్నా అంటే తగాదా. నోరు మూసుకుని ఊరుకోవడం తప్ప ఏం చేయలేని నిస్సహాయుణ్ణి. భగవాన్! రాయిలా ఉన్న నీకు అమ్మ ఎన్నెన్ని పూజలు చేసింది? ఎన్ని శివరాత్రులుంది? న్యాయా న్యాయాలు లేవునీకు. ఓ నారాయణమూర్తి! నిజంగా నీవుంటే ఈ పాపిష్టి ప్రపంచంలోంచి ఆమెను తొందరగా తీసుకువెళ్లు. ఇంతకన్నా నేను నిన్ను ఏమీ కోరను తండ్రీ!

*

## 14 ఏళ్ళ బాలిక కావాలి!

వధువుకంటే వరుని వయస్సు ఎక్కువగా వుండాలనేది మనప్రాచీన సాంప్రదాయం. అయితే వధువు కంటే వరుని వయస్సు ఎంత ఎక్కువగా వుండాలి? అనే విషయంలో ఖచ్చితమైన అభిప్రాయాలు మాత్రం లేవు

అయితే మొరక్కోకు చెందిన 86 సంవత్సరాల మహమ్మద్ వినాయాకు ఇద్రిసీ మాత్రం ఈ సాంప్రదాయాన్ని దురుపయోగపరుస్తున్నాడని చెప్పవచ్చును. వధువు వయస్సు తక్కువగా వుండాలంటే ఈ ప్రబుద్ధుడు కేవలం పధ్నాలుగు సంవత్సరాల అమ్మాయినే పెళ్లి చేసుకుంటున్నాడు. అంటే:వధూవరుల వయస్సు భేధాన్ని 73 సంవత్సరాలకు చేర్చాడన్న మాట!

పధ్నాలుగు సంవత్సరాల లోపు వయస్సు లోపలుండే అమ్మాయినే పెళ్లి చేసుకుంటాను. పధ్నాలుగు సంవత్సరాలకు ఒకరోజు పైబడ్డా ఆ అమ్మాయిని పెళ్లి చేసుకోనంటున్నాడు. పధ్నాలుగో వయస్సులోవుండే అమ్మాయిని పెళ్లి చేసుకొని నేనూ యువకున్నే అని ప్రకటించు కుంటున్నాడీయన.

ఇద్రిసీయిప్పటివరకూ 22 పెళ్లిళ్లు చేసుకున్నాడు. అంతేకాదు! పధ్నాలుగో పర్యంలో వున్న యువతులే నాకు మంచి విటామిన్లంటున్నాడు. నేను ప్రత్యేకమైన పౌష్టికాహారమేమీతీసుకోను. నాఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధను కూడా తీసుకోనంటున్నాడు.

ఈయనకున్న 22గురు భార్యలకు 44గురు పిల్లలు కలిగారు. వీరిలో 29 మంది మాత్రమే బ్రతికున్నారు.

ఈ ప్రబుద్ధునికున్న మరో విశేషగుణమేమిటంటే భార్యతో ఏ మాత్రం అభిప్రాయభేదం వచ్చినా వెంటనే ఆవిడకు విడాకులిచ్చేస్తాడు. యిలా విడాకులు పొందిన భార్యామణుల్లో ఫ్రాన్స్‌కు చెందిన ఓ అందాల భామ కూడా వుంది. రంజాన్ పండగ సందర్భంలో ఆవిడ ఉపవాసం పాటించలేదట. అంతే ఆవిడకు విడాకులు పుచ్చుకోవలసివచ్చింది.

యిక తన మాటకు ఎదురు తిరిగిందనే నెపంతో ఈయన ఓ భార్యకు పెళ్లి చేసుకున్న రెండువారాలకే విడాకులిచ్చాడు. ఈయన చేసుకున్న 22గురు భార్యల్లో ఈయనను పట్టుకుని ఓ భార్య మాత్రం 14 సంవత్సరాలవరకు కాపురం చేసింది. మిగిలిన వారంతా తొందరలోనే విడాకులు పుచ్చుకున్నారు.

యిపుడు ఈయన నలుగురు భార్యలతో కాపురం చేస్తున్నాడు. యిక్కడ మరో ముఖ్యమైన విషయం చెప్పాల్సి వుంది! కాటికి కాళ్లు చాపిన ఈ మహాశయుడు మరో పధ్నాలుగేళ్ల అమ్మాయి కోసం వేటాడుతున్నాడట! పధ్నాలుగేళ్ల కంటే ఒక్కరోజు ఎక్కువైనా ఆ అమ్మాయి నాకు అక్కరలేదంటున్నాడు.

ఎ.పి.నాథ్.